ప్రజాశక్తి

శనివారం 17 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా



టిడ్కో గృహాల పంపిణీ పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్నసిఎం జగన్మోహనరెడ్డి, సిఎంకు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం (అంతర్‌చిత్రం)

గుడివాడ...ఇక నగరం

- సిఎం వరాల జల్లు- రాష్ట్రంలోనే పెద్ద లేఅవుట్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం

- నియోజకవర్గంలో 22వేల మందికి లబ్ధి - విపక్ష నేతల అరెస్టు, గృహ నిర్బంధం

ఓ వైపు టిడ్కో ఇళ్లు... మరోవైపు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూస్తుంటే గుడివాడ నగరంలా కనిపిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గుడివాడ పట్టణం మల్లాయపాలెంలో 77 ఎకరాల ఒకే లేఅవుట్‌లో నిర్మించిన 8,912 టిడ్కో ఇళ్లను సీఎం జగన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంఎల్ఎ కొడాలి నాని విజ్ఞప్తి మేరకు గుడివాడలో ఎస్సీ శ్మశాన వాటికకు రూ.5 కోట్లు, టిడ్కో మాస్టర్ ప్లాన్ కోసం ముదినేపల్లి నుంచి బందరు రోడ్డు నిర్మాణానికి రూ.17 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. మలాయపాలెం లే అవుట్‌లో అంతర్గత రహదారుల కోసం మరో రూ.9 కోట్లు మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో విపక్ష నేతలపై పోలీసు నిర్బంధం విధించారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ఎసిబి వలలో అల్లూరు విఆర్‌ఒ

రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

ప్రజాశక్తి-వీరులపాడు : గ్రామ రెవెన్యూ అధికారి ఓ రైతు వద్ద నుండి రూ.4 వేలు లంచం తీసుకుంటుండగా, ఎసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. అల్లూరు గ్రామానికి చెందిన పిల్లి రవి కిరణ్ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆయన ఇటీవల అల్లూరు గ్రామం సర్వే నంబర్ 52/2 లో 50 సెంట్లను భూమిని కొనుగోలు చేశాడు. పట్టాదారు పాస్ బుక్ కోసం గ్రామ విఆర్‌ఒ తేలు శివరామకష్ణను ఈనెల 2న కలిసి తనకు పాస్ బుక్ ఇప్పించాలని కోరారు. అయితే పాస్ బుక్ నీ పేరు మీద ఆన్‌లైన్లో అప్లయి చేయాలంటే రూ.4 వేలు ఖర్చవుతుందని తెలిపాడు. పాస్ బుక్ రావాలంటే రూ.4 వేలు ఇవ్వాలని కోరాడు. దీంతో రవికిరణ్ ఈనెల 7న ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎసిబి డిఎస్‌పిలు శరత్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి విఆర్‌ఒ శివ రామకృష్ణ లంచం తీసుకుంటుండడగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విఆర్‌ఒపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐలు శివ కుమార్, హ్యాపీ కపానందం, తహశీల్దారు ఆసియా నాయక్ పాల్గొన్నారు.



విఆర్‌ఒను పట్టుకున్న ఎసిబి అధికారులు

ప్రచారంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ తదితరులు

విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అధిక విద్యుత్ బిల్లులు వసూళ్లతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న వైసిపి, బిజెపి ప్రభుత్వ విధానాలపై మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు. సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 51వ డివిజన్ నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి పితాని అప్పన్న వీధి, వాగు సెంటర్ వరకూ విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, భారాలు రద్దు చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.వి.కృష్ణ పాల్గొని విద్యుత్ విధానాల ప్రమాదాన్ని ఎత్తిచూపుతూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. పెరిగిన విద్యుత్ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బాదుడుతో ప్రజల ఆగ్రహాన్ని గమనించకుండా అవాస్తవాలతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్ విధానాల బండారాన్ని వివరించారు. భవిష్యత్తు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ రాయితీలలో కోతలు, సర్దుబాటు చార్జీల పేరుతో భారాలు, స్మార్ట్ మీటర్ల విధానాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ సిటీ నాయకులు కె.సూరిబాబు, గాదె బాల్ రెడ్డి, కె.సత్యనారాయణ, కట్టా దుర్గారావు, సూర్యనారాయణ, రాములు, పి.గోపీ, సీతయ్య, బి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ మిస్సింగ్ యాప్‌కు మంచి స్పందన

బాధితుల నుంచి ఫిర్యాదుల వెల్లువ

మిస్సింగ్ మొబైల్ రికవరీ కోసం కొత్త టెక్నాలజీ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా పోలీసులు అందుబాటులోకి తెచ్చిన మిస్సింగ్ మొబైల్ యాప్ 'చాట్‌బాట్'కు మంచి స్పందన రావడంతో పాటు బాధితుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వీటిని ప్రత్యేక బృందం క్షుణ్ణంగా పరిశీలించే పనిలో నిమగ్నమైంది. ఈ లెక్కన చూస్తే మొబైల్ మిస్సింగ్ సంఘటనలు ఏ రేంజ్‌లో చోటు చేసుకుంటున్నాయో అర్థమవుతుంది. తప్పిపోయిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను కనుగొనడానికి హెల్ప్‌లైన్‌తోపాటు హై అలర్ట్ యాప్‌ను ఇటీవల ఎన్టీఆర్ పోలీసులు ప్రారంభించారు. తద్వారా చాట్‌బాట్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. తప్పిపోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లకు సంబంధించి బాధితులు తమ ఫిర్యాదులను పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే నేరుగా పోలీసులకు తెలియజేసేందుకు ఒక వేదికను రూపొందించడానికి ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఈ ప్రత్యేక యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తెచ్చారు. ఇది వరకు తప్పిపోయిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లకు సంబంధించి ఫిర్యాదులు చేయడమనేది చాలా కష్టమైన పని. బాధితులకు ఎక్కడ ఫిర్యాదు చేయాలి, ఎలా ఫిర్యాదు చేయాలి, ఎవరిని సంప్రదించాలనే విషయాల మీద అవగాహన ఉండేది కాదు. ఒక వేళ ఉన్నా ఫిర్యాదు చేయడానికి ఆసక్తి కనబరిచే వాళ్లు కాదు. ఎందుకంటే ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయడానికి మీసేవా కేంద్రాన్ని సందర్శించాల్సి వచ్చేది. అక్కడ ఫిర్యాదు చేసిన దరఖాస్తు 24 గంటల తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు చేరుతుంది. మర్లా సంబంధిత పిఎస్‌కు వెళ్లడం, ఫోన్ గురించి వాకబు చేయడమనేది కాస్తా ఇబ్బందిగానే ఉండేది. అంతే కాకుండా మిస్సింగ్ మొబైల్స్ రికవరీ శాతం కూడా చాలా తక్కువగా ఉండేది. మరో వైపు పోలీసులు కూడా ఈ ఫిర్యాదులపై సరిగా రెస్పాండ్ అయ్యేవారు కాదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో బాధితులకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో పోలీసులు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ ప్రత్యేక చాట్‌బాట్‌తో మొబైల్ ఫోన్‌ల రికవరీ శాతం మునుపటి సంవత్సరాలతో పోలిస్తే పెరుగుతుందని, బాధితులకు న్యాయం జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని కోసం పోలీసుల బృందం సేవలందించేందుకు ఏర్పాటు చేశారు. యాప్‌లో వచ్చే ఫిర్యాదులన్నీ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని www.ceir.gov.in వెబ్‌సైట్‌లో నమోదు అయ్యేలా హెల్ప్‌లైన్ సిబ్బంది 24 గంటలు పని చేస్తున్నారు. ఇది టెలికాం డిపార్ట్‌మెంట్ (డిఓటి), సెంటర్ ఫర్ డెవలప్ మెంట్ టెలిమాటిక్స్ (సిడిఓటి) ఆధ్వర్యంలో పని చేస్తుంది. తప్పి పోయిన, దొంగతనానికి గురైన మొబైల్ ఫోన్ ఎక్కడున్నా ఆ లొకేషన్‌ను ట్రేస్ చేసి ట్రాక్ చేస్తుంది. మొబైల్‌ను గుర్తించిన తర్వాత పోలీసులు దానిని రికవరీ చేసి ఫిర్యాదు దారునికి అందజేస్తారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ నియోజకవర్గం అంబరుపేట గ్రామం నుండి జయంతికు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనం స్వాధీనం శుక్రవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడం తో అంబరుపేట విఆర్‌ఓ అప్పారావు ఆడుకున్నారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని నందిగామ పోలీస్ స్టేషన్ కి వి ఆర్ ఓ తరలించారు.డ్రైవర్ ని విచారణ చేసి పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.

నేరాల నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : దిశ యాప్ వలన కలిగే ప్రయోజనాలపై చేరువ వాహనం ద్వారా శుక్రవారం ప్రజల్లో అవగాహన కల్పించారు. భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సితార సెంటర్ , గొల్లపూడి సిద్దార్థ నగర్ ఏరియాలోని ప్రజలకు, పోలీస్ అధికారులు , సిబ్బంది చేరువ వాహనం ద్వారా దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి వాటి నివారణకు తీసుకునే జాగ్రత్తలు ,ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం, మహిళా సంబంధిత నేరాలు, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలపై వివరించారు. నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.

పేదల అభ్యున్నతే వైసిపి ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్రంలో పేద ,బడుగు, బలహీన వర్గాల, అభివృద్దే వైసీపీ ధ్యేయమని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. గత ఐదు రోజులుగా మండలంలోని ఊటుకూరు గ్రామంలో గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రక్షణ నిధి శుక్రవారం ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ, ఒక్క ఊటుకూరు గ్రామంలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై 36 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలు, డ్రైన్లు మంచినీటి సరఫరా వంటి ముఖ్య సమస్యలు తమ పాలకుల దష్టికి ప్రజలుతెచ్చినట్లు తెలిపారు. వీటి పరిష్కారానికై గడపగడపకు మన ప్రభుత్వ నిధుల నుండి ప్రత్యేకంగా 30 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెపోగు రేణుక, ఉపసర్పంచ్ సంగీతం రాఘవయ్య, వివిధ శాఖల అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో 'జనబాగేదారి'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మమ్మద్ పేట గ్రామంలో శుక్రవారం జన బాగేదారి కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలలో జరిగింది. ఈ సందర్భంగా తల్లులకు ప్రీస్కూల్ విద్యపై అవగాహన కల్పించారు. పిపివన్, పిపిటు, సిలబస్ పుస్తకాలు, చైల్డ్ అసెస్మెంట్, నివేదిక, పిల్లల తయారుచేసిన ప్రీ స్కూల్ మెటీరియల్ ను అంగన్వాడీ కేంద్రంలో ప్రదర్శించారు. మెటీరియల్ ఎన్ని రకాలుగా ఉపయోగపడతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, స్కూల్ టీచర్స్ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు
.

హైవే బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసినటువంటి ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆర్టీసీ చైర్మన్ ఏ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. పట్టణ సమీపంలోని ఆటోనగర్ వెంకట సాయి హెూటల్ వద్ద శుక్రవారం ఆర్టీసీ హైవే బస్టాండ్ కు శుక్రవారం ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి 2500 కోట్లు ఇచ్చి ఆదుకున్నాడని, మరల 2020లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం ఆర్టీసీకి పునర్ వైభవం కల్పించారన్నారు. ఇండియాలో ఏ రాష్ట్రం కూడా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసినటువంటి దాఖలా లేవని అది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రానున్న కాలంలో ఆర్టీసీకి మరో 2736 బస్సులు కొత్తగా రానున్నాయని తెలిపారు. ప్రభుత్వ విప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతం హైవేకి మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటం వలన అభివద్ధి చెందడం లేదని, తెలంగాణలోని సూర్యాపేట, కోదాడ వంటి ప్రాంతాలు హైవేలో ఉండటం వలన అక్కడ అభివద్ధి చెందిందని, ప్రస్తుతం హైవే బస్టాండ్ నిర్మాణం చేపడితే జగ్గయ్యపేట ప్రాంతం కూడా అభివద్ధి చెందుతున్నారు. జిల్లాలో విజయవాడ తర్వాత జగ్గయ్యపేట బస్ డిపో 1963 సంవత్సరంలో 60 బస్సులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి పురాతనమైన బస్టాండ్ నుండి మంత్రాలయం, అనంతపురం, చెన్నై వంటి ప్రాంతాలకు బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ చైర్మన్ టి పద్మావతి, ఇంజనీరింగ్ రీజియన్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి, కేడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ లు తుమ్మల ప్రభాకర్, హాఫీస్ ఉన్నీసా, వేల్పుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ డ్రిల్స్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50 డివిజన్ మహంతీపురం పలు వీధుల్లో కల్వర్ మరమ్మత్తుల పనులు, అవుట్ పాల్ డ్రైన్‌పై ఐరన్ డ్రిల్స్ ఏర్పాటు పనులను శుక్రవారం కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభించారు. స్థానిక ప్రజలు కార్పొరేటర్ బోయి సత్యబాబు దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ పుండ్కర్‌కి వినతి పత్రం ద్వారా కార్పొరేటర్ బి సత్యబాబు ఫిర్యాదు ఇచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్ సుమారు ఏడు లక్షల రూపాయల పనులు మంజూరు చేశారు. ఈ పనులను కార్పొరేటర్ సత్యబాబు ప్రారంభించి పరిశీలించారు. ఈ పర్యటనలో సిపిఎం డివిజన్ నాయకులు జి సుబ్బారెడ్డి, బాబు ఖాన్. ఏ శ్రీను, వి స్వప్న. ఎస్కే రజాక్ తదితరులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ పోలీస్ కమిషనర్'కు 11 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఆయా పోలీస్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా ఆదేశించారు. పోలీసు కమిషనర్ కార్యాలయంలో "డయల్‌యువర్ పోలీసు కమిషనర్" కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు జరిగింది. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 నెంబర్‌కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్‌కు తెలిపారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్ధికనేరాలు, స్థలం తగాదాలు, తదితర మొత్తం 11 కాల్స్ వచ్చాయి. పోలీస్ కమీషనర్ కాంతిరాణాటాటా సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో , ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారి చేశారు.డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేయుటకు పోలీసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని పోలీసు కమిషనర్ ఈ సందర్భంగా అన్నారు.

హనుమంతరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : టైలర్ చిమటా హనుమంతరావు మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. హనుమంతరావు వృత్తి రీత్యా టైలర్‌గా పని చేసుకుంటూ పార్టీ జెండాలు తానే స్వయంగా కుట్టారు. 1976 సంవత్సరంలో కొండపల్లి సిపిఎం పార్టీ గ్రామకార్యదర్శిగా పని చేశారు. ధర్మల్ కోసం ఇళ్ళస్థలాల కోసం అనేక పోరాటాలలో ముందుండి పోరాటా లు నిర్వహించారు. హనుమంతరావు మృతికి సిపిఎం పట్టణ సెక్రటరీ యం మహేష్, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు చింతాల శివ, బాడిశ వెంకటేశ్వరరావు, షేక్ బాషా, కె నారాయణ, కె బేబీ సరోజిని, ఎల్ పార్వతి, కామేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కొండపల్లి పట్టణ అధ్యక్షులు ఆకుల నాగ మల్లేశ్వరరావు కె కోటేశ్వరరావు తదితరులు సంతాపం తెలిపారు.

సంతాపం తెలుపుతున్న నాయకులు

సజ్జలతో ఆకుల శ్రీనివాసకుమార్ తదితరులు

సజ్జలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ తదితరులు శుక్రవారం కలిసి అభినందనలు తెలియచేశారు. పుష్పగుచ్ఛంతో సత్కరించారు. సజ్జలను కలిసిన వారిలో పొదిలి చంటిబాబు, అల్లం పూర్ణచంద్రరావు, మేళం చిన్నా ,సత్యనారాయణ తదతరులు ఉన్నారు. **ప్రజాశక్తి - నందిగామ** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు దాతల ప్రోత్సాహం ముదావహం

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : విద్యలో ప్రతిభ కనబరిచే వారిని మరింత ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం ముదావహమని ఆంధ్రప్రదేశ్ మండల విద్యాశాఖాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆదూరి వెంకటరత్నం అన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమస్థానం పొందిన బెజవాడ శ్రీరామ్ (577 మార్కులు), మహ్మద్ సాయి సమీర్ (572 మార్కులు) మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాలు, గన్నవరం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, తతీయస్థానాలు సాధించారు. పాఠశాలలో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన వారిద్దరికి హైస్కూల్ పూర్వ విద్యార్థిని, అడ్వకేట్ గోవిందు శారత తన తల్లి గోవిందు చిన్నమ్మాయి పేరిట ఏటా ఇచ్చే నగదు పురస్కారం రూ.5 వేలును వెంకటరత్నం పాఠశాల అసెంబ్లీలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఎస్ దుర్గా సాగర్, ఎస్ రవి ప్రసాద్, ఉపాధ్యాయులు సరళ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని డబ్బాకుపల్లి గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గ్రామ సర్పంచి కొట్టే నాగేశ్వరావు తెలిపారు. క్రీస్తు శేషులు పాకాల పాటి హాజరయ్యా- మరియమ్మ జ్ఞాపకార్థం ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఛాతి పరీక్షలు, గర్భాశయ పరీక్షలు, బిపి, షుగరు, ఎక్స్రే రే, నోటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జగనన్న ఆణిముత్యాలు నగదు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం కూనపరాజు పర్వ గ్రామంలో హైస్కూల్లోఎ "జగనన్న ఆణిముత్యాలు" కు నగదు ప్రోత్సాహకాలను వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బిడ్డలను మరింత ప్రోత్సహించడానికి గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం 10వ తరగతి పరీక్షలో ప్రతిభ కనపరచ్చిన ఆర్ల లావణ్య, బత్తుల గాయత్రి, బజారు రిషిత విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మాతంగి వెంకటేశ్వరరావు ఉపసర్పంచ్ తోటకూర రవి బాబు, ఉపాధ్యాయులు, పెద్దలు పాల్గొన్నారు.

26 మంది సిపిఐ నాయకుల అరెస్ట్
కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడలో నిర్మించిన టిడ్కో గృహాలను కూడా పంపిణీ చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఐ ఛలో గుడివాడ కార్యక్రమాన్ని గవర్నర్‌పేట పోలీసులు స్థానిక దాసరి భవన్ వద్ద అడ్డుకొని, పలువురు ఆపార్టీ నేతలను అరెస్ట్ చేశారు. కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు దోనేపూడి శంకర్, నక్కా వీరభద్రరావుతో పాటు మొత్తం 26 మందిని అరెస్ట్ చేసి కృష్ణలంక పోలీస్టేషన్‌కు తరలించినట్లు గవర్నర్‌పేట సిఐ సురేష్‌బాబు తెలిపారు. సొంత పూచీకత్తుపై మధ్యాహ్నం వీరందరినీ విడుదల చేశారు.

వీట్ వాక్ స్ట్రిప్స్ ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

వీట్ హెయిర్ రిమూవర్‌లో సరికొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ డి.గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. వీట్ ప్రొఫెషనల్ వాక్ స్ట్రిప్స్‌తో నూతన ఉత్పత్తులను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ రోమాల తొలగింపుపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని ఇందులో భాగంగానే వీట్ సరికొత్తగా ఆలోచించి వినియోగదారుల ఆలోచనల మేరకు కొత్త ఉత్పత్తులను తీసుకువస్తున్నామని అన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు ఎలా వినియోగించాలో తెలియచేసేందుకు కూడా వీడియోల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని ఉత్పత్తులను తీసకువచ్చి వినియోగదారులకు చేరువకానున్నట్లు తెలిపారు.

గ్లోబల్ బ్యూటీ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అమెజాన్ ఆధ్వర్యంలో గ్లోబల్ బ్యూటీ స్టోర్‌ను ప్రారంభించామని దీని ద్వారా వినియోగదారులకు సౌందర్య బ్రాండ్లను అందించనున్నట్లు అమెజాన్ ఇన్‌ఛార్జి కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ స్టోర్ ద్వారా 60కిపైగా అంతర్జాతీయ సౌందర్య బ్రాండ్లు అందించనున్నట్లు తెలిపారు. ప్రసిద్ధి చెందిన ఫ్రెంచ్ స్కిన్ కేర్ బ్రాండ్స్‌ను, స్టోర్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. అంతర్జాతీయ కాస్మొటిక్స్ బ్రాండ్స్ అయిన పౌలాస్ ఛాయిస్, ఫార్మశీ, అనోమలి కౌదలి, లానీజి, మేక్ అప్ రివల్యూషన్, చాపర్డ్, వంటి ఎన్నో బ్రాండ్స్ తక్కువ ధరకు అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి అవసరాలను అందించాలనేదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

100 మందికి భోజనాలు వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని 12 వ వార్డు ధనం బోర్డు కాలనీలో నివసిస్తున్న పోలంపల్లి సావిత్రమ్మ మరణించారు. ఆమె కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్ నిర్వాహకులు మైనేని రాధాకృష్ణకి సమాచారం అందించగా అన్న క్యాంటీన్ నుంచి 100 మందికి భోజనాలు మైనేని రాధాకృష్ణ, శ్రీరాం సాయి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయటం ద్వారా ఎంతో సంతృప్తి కల్గుతుందన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో అన్న క్యాంటీన్లను నిర్వహిస్తున్నామని వివరించారు. పేదలు అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

మల్లాది శ్వేతకు నీట్‌లో ర్యాంకు

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలో అశోక్ నగర్ కు చెందిన మల్లాది శ్వేత నీట్ ఎగ్జామ్ లో 720 మార్కులకు 595 మార్కులు నందిగామ విద్యార్థి శ్వేత సాధించారు. శ్వేత తండ్రి మల్లాది బెన్ని కిషోర్, తల్లి లత ఒక సాధారణ కుటుంబం నుండి మంచి మార్కులు సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్వేత మాట్లాడుతూ తన చిన్ననాటి నుండి ఉమ్మడి కుటుంబంలో ఎవరు పీజీలు డిగ్రీలు చేసిన వారు లేరన్నారు. తాను తమ కుటుంబ సహాయ సహకారాలతో ఈ ర్యాంకు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. నేను మంచి డాక్టర్ అవ్వాలని, పేద ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. డాక్టర్ కోర్సు చేయటం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎంతోమేలు, ఎంతోకొంత సేవ చేయటానికి అవకాశం ఉంటుందన్నారు.

విద్యుత్ చార్జీల భారాలు మోపటం తగదు

కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్

ప్రజలు అన్ని రకాల నిత్యావసరాలు పెరిగి నానా ఇబ్బందులు పడుతుంటే మరోపక్క విద్యుత్ చార్జీల భారాలు మోపి మరింత ఇబ్బందులకు గురిచేయటం సరికాదని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో 50, 54 డివిజన్లో ఇంటింటికి విద్యుత్ భారాలు



కరపత్రాలు పంపిణీచేస్తున్న నాయకులు

వ్యతిరేక ప్రచారం పంజా సెంటర్, గులాం అబ్బాస్ వీధి, మహంతిపురంలలో ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు.. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు తోడుదొంగలై సామాన్యులపై మోయలేని భారాలు వేస్తున్నాయని మండిపడ్డారు. విద్యుత్ రంగం ఆదాని కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేసే విధంగా బిజెపి వైసిపి ప్రభుత్వాలు నిర్ణయించడం దేశ ద్రోహ చర్య. అసలు విద్యుత్ బిల్లు కన్నా కొసరు బిల్లులు అదనంగా పేదలపై పెను భారంగా మారాయన్నారు. వెంటనే సర్దుబాటు చార్జీల భారాన్ని రద్దు చేయాలని, విద్యుత్ కొనుగోలులో కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా చేసుకుని ఒప్పందాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఆపివేయాలని, ప్రజలను చైతన్యపరిచి ఈ విద్యుత్తు పెరుగుదలని ప్రతిఘటిస్తామని బోయి సత్యబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు జి. ఆదిలక్ష్మి సిపిఎం నాయకులు పి రాజు, జి సుబ్బారెడ్డి, బాబు ఖాన్, ఏ శ్రీనివాస్, వి స్వప్న. రజాక్ తదితరులు పాల్గొన్నారు.

వైస్‌చైర్మన్ అధ్యక్షతన నందిగామ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి -నందిగామ

నందిగామ పురపాలక సంఘం అత్యవసర సమావేశం ఛైర్మన్ లేకుండానే, వైస్ చైర్మన్ నాగరత్నమ్మ అధ్యక్షత వహించి నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార, ప్రతి పక్ష కౌన్సిలర్ మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. సమావేశం ప్రారంభం ముందు కౌన్సిల్ హాలులో కొలువు తీరిన అధికార, ప్రతి పక్ష కౌన్సిలర్ లకు కమీషనర్ సమావేశం నిర్వహించడానికి గల కారణాలను వివరించారు. కౌన్సిల్ సభ్యుల్లో ఎక్కువమంది కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా కోరారని వైస్ చైర్మన్ నాగరత్నమ్మ తెలిపారు. సమావేశం విషయం ఛైర్మన్ వరలక్ష్మి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతరం ఆమె నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో కౌన్సిలర్లు సమావేశం నిర్వాహణకే మొగ్గు చూపారని తెలిపారు. మెజార్టీ కౌన్సిలర్ల ఆమోదం ఉంటే కౌన్సిలర్లలో ఒకరిని ఛైర్మన్‌గా ఎన్నుకొని సమావేశం నిర్వహించుకో వచ్చునని తెలిపారు. గతంలో ఛైర్మన్ లేని సందర్భంలో అప్పటి వైస్ చైర్మన్‌ను ఈ సమావేశానికి ఛైర్మన్‌గా కొనసాగించ వచ్చని తెలిపారు. దీంతో అధికార పార్టీ మెజార్టీ సభ్యులు బెజవాడ వెంకట రత్నాన్ని ఛైర్మన్ గా ఎన్నుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పక్ష దేశం పార్టీ కౌన్సిలర్లు అత్యవసర సమావేశం లోని ఎజెండా లో ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి అత్యవసర అంశాలు లేవని, దీనికి నిరసనగా అత్యవసరం సమావేశం ఎజెండా కాపీలను చించి వేసి సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎజెండా లోని అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలను అంగీకరించారు. దీంతో సమావేశం ముగిసినట్లు కమిషనర్ జయరాం ప్రకటించారు.

విసిల నియామకాల్లో మాదిగలకు అన్యాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

రాష్ట్రంలోని యూనివర్శిటీలలో వైస్ ఛాన్సలర్ల నియామకాల్లో మాదిగ సామాజిక తరగతికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి బసవ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా శుక్రవారం మచిలీపట్నంలోని కష్ణా యూనివర్శిటీ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోస్తాంధ్ర జిల్లాల్లో దాదాపుగా 10 యూనివర్సిటీలు ఉండగా ఒక్కదానిలో కూడా మాదిగ సామాజిక తరగతి వారికి అవకాశం ఇవ్వకపోవటం అత్యంత బాధాకరమన్నారు. నాగార్జున, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీలకు మాలలను విసిలుగా నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పెటేటి ప్రభాకర్, సిదిలా జయరాజ్, బిడేలి మరియ కుమార్, కొల్లూరి దినేష్, కొక్కిలిగడ్డ చిట్టిబాబు, రాజా, మాదిగ, కొక్కిలిగడ్డ శ్రీకాంత్, జునపూడి పృధ్వీ, దేవరపల్లి సిరి, దేవరపల్లి కుమార్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

తంగిరాల ప్రభాకరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని మధిర రోడ్డు తంగిరాల ఘాట్ వద్ద, గాంధీ సెంటర్లో దివంగత శాసనసభ్యులు తంగిరాల ప్రభాకర్ రావు 9వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఘాట్ వద్ద మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పరిశీలీకులు కనపర్తి శ్రీనివాస్, తంగిరాల కుటుంబ సభ్యులు పూల మాలలు నివాళులర్పించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతకాలం స్వర్గీయ దేవినేని రమణ, తంగిరాల ప్రభాకర్ రావు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, తంగిరాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై మోయలేని భారాలు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి విద్యుత్, బస్సు చార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, ఇంటి పన్ను, చెత్త పన్నులు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి కుటుంబాలకు నడ్డి విరుస్తోందని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు



పత్రాలు అందజేస్తున్న కొల్లు

రవీంద్ర విమర్శించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో శుక్రవారం స్థానిక 45వ డివిజన్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజల పై మోయలేని భారాలు వేస్తోందన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, 45వ డివిజన్ ఇంచార్జ్ పి.వి ఫణి కుమార్, డివిజన్ నాయకులు గంజాల రవికుమార్, పామర్తి నరేష్, కొనకళ్ళ భాను, కే.అరుణ్ కుమార్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, పల్లపాటి సుబ్రహ్మణ్యం, తెలుగు రైతు అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ, కార్పోరేషన్ ప్రతిపక్ష నాయకురాలు, మరకాని సమతా కీర్తి, కార్పోరేటర్ చిత్తజల్లు నాగ రాము, నగర కార్పోరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, కొల్లేరు సత్యనారాయణ, వంకా వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

ఇంజినీర్లలో నైపుణ్యం పెంపొందించటమే లక్ష్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

భారతీయ యువ శక్తి ట్రస్ట్ (బివైఎస్‌టి), ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, తేలప్రోలు ఫ్యాకల్టీ సభ్యుల కోసం రెండు రోజుల ఆన్‌లైన్ మెంటరింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ సాగర్ ప్రారంభించారు. సివిల్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ కె.వి.శివకుమార్ బాబు సమన్వయంతో ప్రారంభించారు. భారతీయ యువ శక్తి ట్రస్ట్ (బివైఎస్‌టి) వ్యవస్థాపకతన రేపటి ఔత్సాహిక ఇంజనీర్లకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో అధ్యాపకులను సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. మార్గదర్శక సూత్రాలు, పద్ధతులు, ఉత్తమ అభ్యాసాల గురించి సమగ్ర అవగాహనను అందించడానికి రూపొందించబడిందన్నారు. మార్గదర్శక సామర్థ్యాలను పెంపొందించడంలో ప్రోగ్రామ్ విలువ, విద్యార్థులకు సమర్థవంతంగా మార్గనిర్దేశం చేయడానికి, మద్దతు ఇవ్వడానికి కొత్తగా సంపాదించిన ఈ నైపుణ్యాలను వర్తింపజేయడంలో వారి నిబద్ధతను వారు నొక్కిచెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కెఎస్‌వి ప్రసాద్, డైరెక్టర్ కె.రాజశేఖరరావు, చైర్మన్ సుంకర రామబ్రహ్మం టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతిక విద్యలో మెళకువలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని కోరారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి

ప్రజాశక్తి–పెదపారుపూడి

పెదపారుపూడి గ్రామంలో పెదపరుపూడి 1 అంగన్వాడీ సెంటర్లో మన అంగన్వాడీ పిలుస్తోంది శుక్రవారం జరిగింది. సూపర్‌వైజర్ ఎం.శివ నాగమణి మాట్లాడారు. చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, తల్లులు పాల్గొన్నారు

గుడివాడ... ఇక నగరం

- సిఎం వరాల జల్లు
- రాష్ట్రంలోనే పెద్ద లేఅవుట్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం
- నియోజకవర్గంలో 22వేల మందికి లబ్ధి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఓ వైపు టిడ్కో ఇళ్లు... మరోవైపు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూస్తుంటే గుడివాడ నగరంలా కనిపిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గుడివాడ పట్టణం మల్లాయపాలెంలో 77 ఎకరాల ఒకే లేఅవుట్‌లో నిర్మించిన 8,912 టిడ్కో ఇళ్లను సీఎం జగన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఎం మాట్లాడుతూ ఈ రోజు లేఅవుట్‌లో 257 ఎకరాల స్థలం సేకరించి ఇచ్చామన్నారు. జగనన్న కాలనీలో అక్షరాలా 16,240 కుటుంబాలు అంటే ఇంటికి కనీసం ముగ్గురు వేసుకున్నా.. 40వేలకు పై చిలుకు జనాభా జగనన్న లే అవుట్‌లో నివాసం ఉండబోతున్నారని తెలిపారు. ఇక్కడ రూ.800 కోట్లతో 8,912 ఇళ్లు కట్టడమే కాకుండా.. వాటిని నా అక్కచెల్లెమ్మలకు ఇచ్చే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇదే లే అవుట్‌లో 7,728 ఇళ్లస్థలాలకు లే అవుట్ వేసి వాటిని ఇళ్లులేని నిరుపేద మహిళలకు ఇచ్చినట్లు చెప్పారు. ఈ లేఅవుట్‌లో ఇంతకముందు తాను చెప్పినట్టు 7728 ఇళ్లపట్టాలతో కలిపి 8,912 టిడ్కో ఇళ్లతో కలిపి 16,240 కుటుంబాలు రాబోయే రోజుల్లో నివాసం ఉంటాయని తెలిపారు. ఈ నియోజకవర్గం మొత్తం చూస్తే... ఈ లేవుట్‌లో 7728 ఇళ్లపట్టాలతే కలిపి 13,145 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. వీటికి 8,912 టిడ్కో ఇళ్లు కూడా కలిపితే గుడివాడలోనే 22 వేల మంది మహిళలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలిచ్చామని గర్వంగా చెబుతున్నామన్నారు. ఇవాళ ప్రతి లబ్ధిదారుడికి ఇచ్చిన 1.1 సెంటు అంటే రూ.7 లక్షలు వాళ్ల చేతుల్లో పెట్టినట్లు అయిందన్నారు. ఈ ఇళ్ల స్థలాల్లో ఇంటి నిర్మాణం పూర్తయితే కనీసం రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఆస్తి వారికి అప్పగించినట్లు తెలిపారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే ప్రభుత్వం టిడ్కో ఇళ్లు, పేదల ఇళ్ల స్థలాల కోసం మొత్తం రూ.1,782కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లను కేవలం 1 రూపాయికే అన్ని హక్కులతో లబ్ధిదారుల పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామని చెప్పడానికి గర్విస్తున్నట్లు పేర్కొన్నారు.

గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

ఎంఎల్ఏ కొడాలి నాని విజ్ఞప్తి మేరకు గుడివాడలో ఎస్సీ శ్మశాన వాటికకు రూ.5 కోట్లు, టిడ్కో మాస్టర్ ప్లాన్ కోసం ముదినేపల్లి నుంచి బందరు రోడ్డు నిర్మాణానికి రూ.17 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. జలజీవన్ మిషన్ పనుల్లో భాగంగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరిస్తామని, అందుకు గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.45 కోట్లు మంజూరు చేస్తామన్నారు. మలాయపాలెం లే అవుట్‌లో అంతర్గత రహదారుల కోసం మరో రూ.9 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అడిగారని, ఆ నిధులు కూడా మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. అంతే కాకుండా గుడివాడ మున్సిపాల్టీలో ఇంటర్నల్ సీసీ రోడ్లు, అభివద్ధి పనులను రూ.26 కోట్లతో శంకుస్థాపన చేశామన్నారు. కష్ణా జిల్లాలో రూ.750 కోట్లతో జలజీవన్ మిషన్ కింద చేపడుతున్న పైప్‌లైన్ ప్రాజెక్టులో రూ.160 కోట్లతో గుడివాడ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల కోసం కేటాయించామని తెలిపారు. ఈ పనులకూ శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. వీటన్నింటి ద్వారా ఈ ప్రాంతం ప్రజలకు మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

గుడివాడకు వెన్నుపోటు అల్లుడు

ఇదే గుడివాడకు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన అల్లుడు ఉన్నాడని జగన్ పేర్కొన్నారు. తాను గుడివాడ అల్లుడు అని చెప్పుకుంటూ ఉంటాడు. తన 14 ఏళ్ల పాలనలో ఇక్కడి పేదలకు ఎన్ని ఇళ్లపట్టాలు ఇచ్చాడో చూస్తే.. కనీసం ఒక్కరికి అంటే ఒక్కరికి కూడా ఇళ్లప్టటాలిచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు ఒక్క పేదవాడికి కనీసం ఒక్క సెంటు కూడా చంద్రబాబు ఇవ్వలేదు, ఒక ఇల్లూ కట్టించి ఇవ్వలేదన్నారు. బాబు పాలనకు భిన్నంగా పేదల ప్రభుత్వంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్, రాష్ట్ర పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీ లక్ష్మి, పురపాలక శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ పి కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి రాజబాబు, కష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని), బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఏపీ టెట్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్, రాష్ట్ర ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పలమల్లి జమల పూర్ణమ్మ, పార్లమెంటు సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, టి.కల్పలత, తలసీల రఘురాం, పోతుల సునీత, శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), కైలే అనిల్ కుమార్, దూలం నాగేశ్వరరావు, వల్లభనేని వంశీమోహన్, సింహాద్రి రమేష్ బాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ , డిఆర్వో ఎం వెంకటేశ్వర్లు టిడ్కో ప్రాజెక్ట్ అధికారి చిన్నోడు, ఆర్డీవో పద్మావతి, గుడివాడ మున్సిపల్ కమిషనర్ వి మురళీకష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, రాష్ట్ర ఉన్నత అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలిక మృతిపై విచారణ జరపాలి

ప్రజాశకి- వత్సవాయి : వత్సవాయి మండలం పోలపల్లి గ్రామంలో శుక్రవారం తుంగ ప్రవళిక అనే 16 సంవత్సరాల దళిత బాలిక అనుమానాస్పదంగా మతిచెందడంతో బాలిక కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ పరామర్శించారు. అనంతరం బాలిక మృతిచెందిన బావి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగ ప్రవళిక మృతిపట్ల పలు అనుమానాలున్నాయని, కావున వెంటనే రి పోస్టుమార్టం చేయించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మ్మడి కష్ణా జిల్లాలో సమన్వయకర్త మందా వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యంగ్రతి కోటేశ్వరరావు, మాదిగ ఎంఎస్పి ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కోట దానియేలుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

టయోటా కిర్లోస్కర్ మోటార్ గ్రేడ్ డ్రైవ్‌ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మోటారు ప్రేమికులు ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సాహసయాత్రను టయోటా కిర్లోస్కర్ మోటార్స్ బుధవారం నుండి ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ ఒక ప్రకటనలో తెలిపారు. అసాధారణమైన మూడు రోజుల సాహసయాత్రకు నాంది పలికినట్లు తెలిపారు. టయోటా కిర్లోస్కర్ మోటార్ సంస్థ ప్రతి ఏటా ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తుందని ఈఏడాది నిర్వహించే కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. టయోటాతో ఉత్తజకరమైన ప్రయాణం ద్వారా శాశ్వత జ్ఞాపకాలను సృష్టించడం ఈథ్రిల్లింగ్ డ్రైవ్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి గుడివాడ పర్యటన దృశ్యమాలిక

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ప్రజానీకం

పూలవర్షం కురిపిస్తున్న ప్రజలకు నమస్కరిస్తున్న సిఎం జగన్

సెల్ఫీ దిగుతున్న
ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

టిడ్కో గృహాల కేటాయింపు పత్రం అందిస్తున్న ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి జగన్‌కు చిత్రపటం అందిస్తున్న నాయకులు

విపక్ష నేతలను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు

గ్రూపు ఫొటో

ప్రారంభోత్సవ శిలాఫలకాలను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

వీరపనేనిగూడెం చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం వీరపనేని గూడెం ములగలమ్మ చెరువులో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డే లేకుండా పోతోంది. గత నెల రోజులుగా ఈ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన సర్పంచి భర్త సొంత పొక్లెయిన్, ట్రాక్టర్లతో మట్టి తవ్వి ఇటుక బట్టీలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నాడని విమర్శిస్తున్నారు. రైతులు అడిగిన పారెడు మట్టి వేయడం లేదని చెప్తున్నారు. చెరువు మట్టి అతనికి కాసుల వర్షం కురిపిస్తుందని, అధికారుల అండదండలతో ఈ అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా చేస్తున్నాడని స్థానిక రైతులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు నిరాటంకంగా జరిగిపోతున్నాయి. రాత్రివేళల్లో పొక్లెయిన్ పెట్టి మట్టి తవ్వేస్తున్నారు. పగటిపూట యంత్రం తీసుకెళ్లి పక్కనే ఉన్న మామిడి తోటలో పెట్టేస్తున్నారు. ఈ తవ్వకాలకు అనుమతులు లేవని మైనర్ ఇరిగేషన్ అధికారులు చెబుతున్నా గాని నల్ల మట్టి యథేచ్ఛగా తరలిపోతుంటే చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యాడు. అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మళ్లీ దొంగలను సమర్థిస్తూ వారిని వెనకేసుకురావడం కొసమెరుపు. శాఖాపరమైన అనుమతులు లేవు. అదేమంటే ఎమ్మెల్యే పేరును అడ్డం పెట్టుకుని ఈ దందాకు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. రూ.లక్షల విలువైన నల్ల బంగారం ఇప్పటికే ఆక్రమార్కుల పాలైన విషయం అందరికీ తెలిసిందే. అందులోనూ వైసీపీ నాయకుల పాత్ర ఉందని గ్రామ రైతు నాయకులు చెబుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయినా ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వదిలివేయటం అనుమానాలకు తావిస్తోంది. సంబంధిత శాఖ అధికారి కూడా పర్యవేక్షణ లేకుండా పోయింది. అక్రమార్కులకు మట్టిని అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారనే వాదన ఉంది.

మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రదేశం ఇదే..

కన్నెత్తి చూడని అధికారులు..విఆర్ఒకు మామూళ్లు?
సర్పంచ్ భర్త అక్రమ మట్టి తవ్వకాలు : గామస్తులు

మట్టి దొంగలకు ప్రభుత్వమే దారులు తెరిచినట్లుగా ఈ వ్యవహారం ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో ఉన్న ఇటుక బట్టీలను తరలించి ఎకరాల్లో మేటలు వేస్తున్నారు. ఇది సీజన్ కావడంతో ఇటుక బట్టీల నిర్వాహకులు నల్ల మట్టిని కొనుగోలు చేసి పెద్ద కొండలుగా నిలువ చేసుకుంటున్నారు. వేసవికాలం మొదలైన దగ్గర నుంచి ఈ చెరువులో విడతల వారీగా మట్టిని మాయం చేస్తున్నారు. మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకున్న వ్యక్తులు జల్సాగా తిరుగుతున్నారని గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలే చెప్పడం గమనార్హం. మట్టి తవ్వకం దారులు గ్రామాల పరిధిలోని అధికారులను మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శ ఉంది. వారికి మామూళ్లు ఇచ్చి దర్జాగా మట్టి కొట్టేస్తున్నారు. ఈ విషయమై ఓ గ్రామస్థాయి అధికారికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. ఇంకో అధికారిని అడిగితే అనుమతుల గురించి మాకు ఏం తెలియదు అన్నట్టు మాట్లాడారు. తవ్వకం దారు అధికారులను గుప్పెట్లో పెట్టుకుని అక్రమాలను ప్రోత్సహిస్తున్నాడనే వాదన ఉంది. ఇప్పటికైనా ఈ మట్టి దొంగలపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ అక్రమ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి వైసిపి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

రోడ్ల దుస్థితిపై టిడిపి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-పమిడిముక్కల

కృష్ణాపురం-లంకపల్లి మీదుగా మంటాడ వెళ్లే రహదారి అధ్వానంగా ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవటం దారుణమని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం రహదారి వద్ద టిడిపి పమిడిముక్కల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ కష్ణాపురం-లంకపల్లి మీదుగా మంటాడ వెళ్లే రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రయాణీకులు, పాదచారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి పరిపాలన పూర్తిగా అవినీతిమయమైందని విమర్శించారు. మద్యం, ఇసుక, మట్టి దోపిడీ చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపొందటం ద్వారా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోటూరు వెంకట సుబ్బయ్య, కృష్ణాపురం మాజీ సర్పంచ్ మంటాడ రాఘవులు, టిడిపి పమిడిముక్కల మండల అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, ఆలీ, కొల్లూరు బాబ్జి, జక్కా శ్రీనివాసరావు, కందిమళ్ల సుబ్రహ్మణ్యం, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తా
పెదపారుపూడి మాజీ ఎంపిపి కాజా విజయలక్ష్మి

ప్రజాశక్తి-పెదపారుపూడి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కోసం తన శక్తి వంచన లేకుండా పని చేస్తానని టిడిపి సీనియర్ నాయకురాలు, పెదపారుపూడి మాజీ ఎంపిపి కాజా విజయలక్ష్మి అన్నారు. కాజా విజయలక్ష్మి మనుమడు కాజా రిష్ కుమార్ మూడో పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఒకరోజు అన్న క్యాంటీన్ ఖర్చు భరించే విధంగా ఏర్పాటు చేసినట్లు విజయలక్ష్మి తెలిపారు. టిడిపి అధికారంలో ఉండగా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని పట్టెడన్నం పెట్టిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. ప్రస్తుతం టిడిపి అధికారంలో లేకపోయినప్పటికీ అదే రీతులో పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ కేంద్రమైన పామర్రులోని క్యాంటీన్‌లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా నాయకత్వంలో నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెదపారుపూడి మండల అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, సానుభూతిపరులు పార్వతి, సూర్యదేవర శ్యామ్‌సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఉత్తమ అధ్యక్షుడిగా సింగంశెట్టి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను 2022-2023 సంవత్సరానికి రీజియన్‌లో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌కు బెస్ట్ క్లబ్‌గా, బెస్ట్ అధ్యక్షుడిగా సింగంశెట్టి ఆదినారాయణ, బెస్ట్ సెక్రెటరీగా ఎం.శ్రీరామ్మూర్తి, బెస్ట్ ట్రెజరర్‌గా ఎ.ఫణిగోపాల్, జెడ్‌సి పి.విజయ్ బాబు అవార్డులు సాధించారు. గురువారం రాత్రి పామర్రులోని రెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన చంద్రా రీజినల్ సమావేశంలో రీజినల్ చైర్మన్ కె.చంద్రశేఖర్, గవర్నర్ డి.శ్రీశాంతి ఆధ్వర్యంలో ఈ అవార్డులను అందించినట్లు అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు లయన్స్ సభ్యులు వైపిసి ప్రసాద్, జి ఎస్ బోస్, పి రవికుమార్, పి వెంకట్రావు, వి సుబ్బారావు, సిహెచ్ రాజా, ఎస్ పరంధామయ్య, బొర్రా నాగేశ్వరరావు, డి రామకృష్ణ పాల్గొన్నారు.

క్లబ్ ప్రతినిధులను సత్కరిస్తున్న ప్రముఖులు


చంద్రబాబు చిత్రటానికి పామాయిల్ కాయలను పోస్తున్న నాయకులు

దగా పడిన రైతన్నలకు అండగా ఉంటాం : దయాల

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

తెలుగుదేశం పార్టీ మహానాడులో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటించిన మేనిఫెస్టోలో 'అన్నదాత' పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం చేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని టిడిపి బాపులపాడు మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెంలో గ్రామ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పామాయిల్ గింజలతో అభిషేకంచేశారు. దయాల రాజేశ్వరరావు, గ్రామ ప్రముఖులు, సీనియర్ టిడిపి నాయకుడు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా ఒక్కో రైతుకు రూ.1.15 లక్షలు లబ్ధి పొందారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 55 లక్షల మంది రైతులకు రూ.15,279 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్, నాయకులు కసుకుర్తి అర్జునరావు, కనకవల్లి శేషగిరిరావు, లంక రంగారావు, వెనిగళ్ళ శ్రీనివాసరావు, కసుకుర్తి వేణుబాబు, నేరుసు తాతయ్య, పుసులూరు గాంధీ, కొలుసు గంగాజలం, కాట్రు రామకృష్ణ, నత్తా అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమం

ప్రజాశక్తి-చల్లపల్లి

జన భాగీరథ కార్యక్రమాన్ని మొవ్వ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం వక్కలగడ్డ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఒ భానుమతి, సూపర్‌వైజర్ విశ్రాంతమ్మ పాల్గొన్నారు. తల్లిదండ్రుల సమావేశంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న విద్యా బోధన గురించి వారు వివరించారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రులకు చెప్పించారు. సిడిపిఒ భానుమతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా విద్యాబోధనను అందిస్తున్నాయన్నారు. సర్పంచ్ వల్లూరి ఉమా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కొండాలమ్మ ఆలయంలో ఘనంగా లక్ష మల్లెల పూజ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద శుక్రవారం లక్ష మల్లెల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యేష్ఠమాసం సందర్భంగా అమ్మవారికి అభిషేకం, లక్ష మల్లెల పూజ, లలిత, రుద్ర హోమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. భక్తులకు నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థ ప్రసాదాలు వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి, సభ్యులు బాడిగ లీలా సౌజన్య, నారే పాలెం వెంకట నిర్మల, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చైర్మన్ గోపి, ఇఒ సురేష్‌బాబు



టిడ్కో గృహాలకు సిఎం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుడివాడ సమీపంలోని మల్లాయపాలెంలో నిర్మించిన 8,912 టిడ్కో గహాలను శుక్రవారం ప్రారంభించారు. ముందుగా హెలికాప్టర్‌లో అక్కడికి చేరిన ఆయనకు ఘన స్వాగతం లభించింది. మల్లాయపాలెంలో 77 ఎకరాల్లో నిర్మించిన టిడ్కో గహాలను ప్రారంభించారు. ఇవే గహ సముదాయాల వద్ద ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభా స్థలికి విచ్చేసిన ముఖ్యమంత్రి జల జీవన్ మిషన్ క్రింద కష్ణాజిల్లా తీర ప్రాంత ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ.750 కోట్లతో పైపులైన్ల నిర్మాణానికి, అందులో గుడివాడ, నందివాడ మండలాల్లో రూ.160 కోట్లతో పైప్లైన్ల నిర్మాణానికి, రూ.26 కోట్లతో గుడివాడలో వివిధ అభివద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం టిడ్కో గహాల లబ్దిదారులతో ఫోటోలు దిగారు. అనంతరం లబ్ధిదారులకు సభా వేదికపై టిడ్కో గహాల రిజిస్ట్రేషన్ పత్రాలు ముఖ్యమంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పట్టణాభివద్ధి శాఖ మంత్రి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2.62 లక్షల టిట్కో ఇళ్ల నిర్మాణాలను ఈ సంవత్సరం ఆఖరి నాటికి పూర్తి చేయనున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ టిట్కో గహ సముదాయాల ప్రక్కనే నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద 178 ఎకరాల్లో 7,728 గహాలతో వైయస్సార్ జగనన్న కాలనీ రూపు దిద్దుకోవడం జరుగుతోందన్నారు. వీటితో కలిపి సుమారు 16,640 గహాలు ఒకే చోట అతిపెద్ద గహ సముదాయం ఏర్పాటు కానున్నదని తెలిపారు. రూ.5156 కోట్లతో ముఖ్యమంత్రి ప్రారంభించిన మచిలీపట్నం పోర్టు పనులు, 422 కోట్ల రూపాయలతో ఆధునిక ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నయన్నారు. మచిలీపట్నంలో 550 కోట్ల రూపాయల వ్యయంతో 64 ఎకరాల్లో వైద్య కళాశాల నిర్మాణాలు పూర్తి కావచ్చాయని, ఆగస్టులో 150 మందికి వైద్య విద్యలో ప్రవేశాలు కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గుడివాడ శాసనసభ్యులు కొడాలి నాని మాట్లాడుతూ టిడ్కో కాలనీ కోసం స్వర్గీయ వైయస్సార్ 77 ఎకరాలు కొనుగోలు చేసి ఇచ్చిన విషయం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంతేకాకుండా స్వర్గీయ వైయస్సార్ 106 ఎకరాల భూమి కొనుగోలు చేసి రూ.20 కోట్లు వ్యయంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పంప్ హౌస్ నిర్మించి గుడివాడ ప్రజల దాహార్తి తీర్చిన మహానుభావుడని కొనియాడారు. గుడివాడలో 320 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు నియోజకవర్గ పరిధిలో 1500 కోట్లు అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

గృహ నిర్బంధం, అరెస్టులు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో విపక్ష నేతలపై పోలీసు నిర్బంధం విధించారు. సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, టిడిపి వికలాంగ విభాగం నాయకులు మజ్జాడి నాగరాజులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. టిడిపి గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు వెనిగళ్ల రాము, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లను గృహ నిర్బంధంలో ఉంచారు. ముఖ్యమంత్రి టిడ్కో ఇళ్ళ పంపిణీకి నిరసన తెలుపుతూ నల్ల బెలూన్లను వదిలిన టిడిపి నాయకులు నిర్మల, తులసీరాణిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తెలుగు మహిళల నిరసన

గుడివాడ : గుడివాడ సీఎం జగన్మోహన్ రెడ్డి పృటన సందర్భంగా తెలుగు మహిళలు అసిలేటి నిర్మల, సిరిపురపు తులసి రాణి నిరసన తెలిపారు. మల్లాయపాలెం పొలాల్లో సిఎం హెలిపాడ్ దిగుతుండగా గో బ్యాక్ సైకో సీఎం అంటూ నల్ల బెలూన్లు వదిలి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడతూ టిడ్కో లబ్ధిదారులు 1600 మందిని ఎందుకు తొలగించారో సీఎం సమాధానం చెప్పాలన్నారు. మౌలిక వసతులు లేకుండా టిడోక ఇళ్లలో ఎలా నివాసం ఉంటారని ప్రశ్నించారు. నిర్మల, తులసిరాణిలను పోలీసులు అరెస్టు చేశారు.

అడ్డుకుంటున్న పోలీసులు

ప్రధాని ఫొటో పెట్టకపోవడం సిగ్గుచేటు : బిజెపి

గుడివాడలో టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటో పెట్టకపోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. ముఖ్యమంత్రి పర్యాటన సందర్బంగా పోలీసులు శుక్రవారం ఆయనను గృహ నిర్బంధంలో ఉంచారు.

విజయవాడలో నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : సిఎం గుడివాడ సందర్భంగా టిడ్కో గహాల విషయమై ఆయనను కలిసేందుకు బయలుదేరిన సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, జి కోటేశ్వరరావు తదితరులను శుక్రారం పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కృష్ణలంక పోలీసుస్టేషన్‌కు తరలించారు.

ముందస్తు అరెస్టులు దుర్మార్గం : సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి

ప్రజాశక్తి - గుడివాడ : సిఎం పర్యటన సందర్భంగా గుడివాడలో ప్రతిపక్ష నాయకుల్ని ముందుగా అరెస్టు చేయటం, గృహ నిర్బంధంలో ఉంచడం దుర్మార్గమని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడలో ఆర్‌సిపి రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడలో మౌలిక వసతులు కల్పించాలని పదేపదే డిమాండ్ చేశామన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకా పూర్తికాలేదన్నారు. అలాగే సరైన డ్రైన్లు లేవన్నారు. వాంబే కాలనీలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఇళ్లకు శంకుస్థాపన చేశారని, అక్కడ సుమారు 600 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇప్పుడు ఆ కాలనీలో రోడ్లు కూడా వేయని పరిస్థితి ఈ 15 ఏళ్లలో ఉందన్నారు. ఇందిరా కాలనీ, శ్రీకాళహస్తి కాలనీల్లో మంచినీటి వసతి లేదన్నారు. ఇప్పటికీ కాలనీకి ట్యాంకులతో నీళ్లు పంపించే పరిస్థితి ఉందన్నారు. ముందస్తుగా అరెస్టయిన వారిలో జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

చంద్రబాబు హయాంలోనే నిర్మాణం : వెనిగండ్ల

టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గహాల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎంత ప్రచారం చేసుకున్నా వర్కవుట్ కాలేదని ఆ పార్టీ నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆయన మీడియాతో మాట్లాడారు. టిడ్కో ఇళ్ళు కట్టడం ప్రారంభించడం దగ్గర నుండి ఇటుకలు పేర్చడం, ఇళ్ళ నిర్మాణాలను పూర్తిచేయడం, వాటికి రంగులు వేయడం వరకు ప్రజలు అన్నీ చూస్తూనే ఉన్నారన్నారు. గుడివాడలో జరిగే విషయాలను ఇక్కడి ప్రజలకు చెప్పి ఏదో విధంగా అబద్దపు ప్రచారం చేసుకోవడాన్ని కూడా గమని స్తూనే ఉన్నారన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు ఏసు మృతి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజాస్వామ్య హక్కుల ఉద్యమ నాయకులు, ఒపిడిఆర్ ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు కె.ఏసు గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన నగరంలోని గిరిపురంలో నివాసం ఉంటున్నారు. ఒపిడిఆర్ ఏసుగా ఆయనకు పేరుంది. నిస్వార్థంగా ప్రజలకు సేవలందించి అనేక ప్రజా ఉధ్య మాల్లో పాలుపంచుకున్నారు. కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించిన ఆయన తండ్రి రాములు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. తండ్రి నుండి కమ్యూనిస్టు ఆదర్శాలను అందిపుచ్చుకున్న ఏసు 55 ఏళ్లపాటు ఉద్యమ జీవతం గడిపారు. విజయవాడలో న్యూ గిరిపురం, అరుణ్‌నగర్ కాలనీ ఏర్పాటుకు జరిగిన కృషిలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. దళితులు, మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా సాగిన అనేక ఆందోళనల్లోనూ, నిజ నిర్ధారణ కమిటీల్లోనూ ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. ఏసు మృతి పట్ల ఒపిడిఆర్ ప్రధాన కార్యదర్శి వి.హనుమంతరావు ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మరణం హక్కుల ఉద్యమానికి, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటని హనుమంతరావు పేర్కొన్నారు. ఏసు అంతిమయాత్ర ఈనెల 18వ తేదీ ఉదయం 9 గంటలకు ఆయన స్వగృహం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

'ఆదిపురుష్' చూసి వస్తుండగా ఘటన

ప్రజాశక్తి - తిరువూరు

తమ అభిమాన నటుడు ప్రభాస్ సినిమా ఆదిపురుష్ చూసి కుషీగా తిగిరి వెళ్తున్న క్రమంలో శుక్రవారం తిరువూరు మండలం కాకర్ల వద్ద జాతీయ రహదారిపై కారు ఢీకుని ఇద్దరు విద్యార్థులు మరణించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కంభంపాడు గ్రామానికి చెందిన మేడిపల్లి రవీంద్ర (23), యాత్ర యశ్వంత్, గోపాలపురం గ్రామానికి చెందిన బాణా వతు పవన్, అట్లప్రగడ గ్రామానికి చెందిన పల్లెపోగు అశోక్ (24) ఒకే బైకుపై తిరువూరులో ప్రభాస్ హిరోగా నటించిన అదిపురుష్ రిలీజ్ సినిమా మార్నింగ్ షో చూసి అదే బైక్ పై తిరిగి ఇంటికి వెళుతున్నారు. కాకర్ల ఊరు దాటిన తరువాత జాతీయ రహదారి రామన్నపాలెం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈసంఘటలో అశోక్ అక్కడికక్కడే మరణించగా, రవీంద్ర ప్రభుత్వాస్పత్రికి తరలించిన వెంటనే మరణించాడు. తీవ్రగాలైన యశ్వంత్‌ను విజయవాడ తరలించగా, పవన్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈనలు గురు పాలిటెక్నిక్ చదువుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనకదుర్గమ్మను శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఉప కార్యనిర్వాహనాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పట్టెం గురు ప్రసాద్‌తో పాటుగా కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వి.ఎస్ కోటేశ్వరరావు, సహాయ కార్యనిర్వాహణాధికారి పి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ గ్రామ కాపురస్తురాలు పెద్దినేని లక్ష్మీ, భర్త జానకి రామయ్య కు కేడిసిసి బ్యాంకు నందిగామ బ్రాంచ్ నందు పెద్దవరం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 257- 1ఎ5లో య.2.00 సెంట్లు భూమిపై రైతు నేస్తం రుణము కొరకు బ్యాంకులో దాఖలు చేసి యున్నారు. సదరు భూమిపై రుణం ఇచ్చుటకు ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల ఒక వారం రోజుల్లోపు బ్యాంక్ అధికారులను సంప్రదించవలసినదిగా కోరడమైనది. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్...99495 56355,

మేనేజరు, నందిగామ

పట్టాదారు పాస్ పుస్తకం పోయింది

ఏలూరు జిల్లా చనుబండ గ్రామానికి చెందిన కొండా సరవయ్య సన్నాఫ్ చిట్టియ్య అనునాకు చనుబండ రెవెన్యూలో ఆర్‌ఎస్ నెంబర్ 757/1లో 37 సెంట్లు, 73/ 5లో 58 సెంట్లు వ్యవసాయ భూమికి ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసింది. 08-06-2023వ తేదీన సదరు పాస్ పుస్తకం తీసుకుని బ్యాంక్ అవసరం నిమిత్తం ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట వెళ్లి ఫొటోస్టాట్ తీయించుకుని వస్తుండగా మార్గమధ్యలో ఎచ్చటనో పాస్ పుస్తకం జారీపోయింది. చుట్టు పక్కల ఎతికినను కనిపించలేదు. సదరు పాస్ పుస్తకం ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబరు కు తెలియజేయగలరు.

ఇట్లు
కొండా సరవయ్య
9949618076

ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

అక్టోబర్ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం అమలు-కార్యాచరణ ప్రణాళిక పై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కలెక్టరేట్ నుంచి పాల్గొన్న అనంతరం జిల్లాలోని ఓటర్ల నమోదు అధికారులు(ఈఆర్ఓలు), ఏఈ ఆర్వోలతో తన ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉందన్నారు. అక్టోబర్ 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉందన్నారు. ఇందుకోసం బూత్ స్థాయి అధికారులు అందరూ ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా పరిశీలించాలని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సంసిద్ధం కావాలన్నారు. పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించి ఆ భవనాలు సరిగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని శిథిలావస్థలో ఉంటే మార్పు చేయటానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శివనారాయణ రెడ్డి, ముడా విసి రాజ్యలక్ష్మి, డిఎస్ఓ పార్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్ర లీల, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, కలెక్టరేట్ కోఆర్డినేషన్ తహశీల్దార్ హరినాథ్, పలువురు తహశీల్దార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

పటిష్టంగా జగనన్న సురక్ష కార్యక్రమం : కలెక్టర్

ఈనెల 23వ తేదీన జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి అధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమం అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. శనివారం ఎంపిడీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లకు సచివాలయ కార్యదర్శులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ నెల 19వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు అందరికీ జగనన్న సురక్ష కార్యక్రమం పై శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఈనెల 20వ తేదీన వాలంటీర్లు అందరూ ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని అర్జీల రూపంలో స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు డి ఎల్ డి ఓ సుబ్బారావు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని బీసీ సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారిణి టి.నాగమణి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వసతి గృహంలో బీసీ విద్యార్థినులకు 76, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5, ఒబిసిలకు 9 మొత్తం 100 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వసతి గృహంలో చేరే వారికి ప్రతిరోజూ ఉదయం రాగి జావా, బెల్లం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, వారానికి రెండుసార్లు చికెన్, ఆరుసార్లు కోడిగుడ్లు, పండ్లు అందజేస్తామని తెలిపారు. ఒక ట్రంకు పెట్టె, పళ్లెం గ్లాసు, జంఖానా దుప్పట్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. కాస్మోటిక్స్ ప్రతినెలా నిధుల లభ్యతను బట్టి విద్యార్థుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. 10వ తరగతి విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు. తెల్ల కార్డు కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసి విద్యార్థులు అర్హులు అని చెప్పారు.

కులగణన చేయకుంటే బిజెపికి బుద్ధి చెబుతాం: కేశన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

బీసీల కులగణన చేయకుంటే భాజాపాకు బుద్ధి చెబుతామని ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు. తిరుపతిలో ఆగస్టు 7న జాతీయ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓబీసీ మహాసభ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలన్నారు. అధికారంలోకి రావడానికి బీసీల మద్దతు కోరే రాజకీయ పార్టీలు ఏరు దాటాక తెప్ప తగలేయడమనే చందంగా మారాయన్నారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో బీసీ కులగణన చెప్పాలని డిమాండ్ చేశారు. బి.సి కులగణనపై జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఆగస్టు 7న తిరుపతిలో జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాలకు చెందిన 50 వేల బీసీ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.

పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న శంకరరావు

చెక్కు అందజేస్తున్న కలెక్టర్

గంటల వ్యవధిలో సిఎం హామీ అమలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

అర్జీ సమర్పించిన గంటల వ్యవధిలోనే ముఖ్యమంత్రి హామీ పరిష్కారమైంది. శుక్రవారం గుడివాడలోని మల్లాయపాలెంలో మౌలిక సదుపాయముల అభివద్ధి సంస్థ (ఏపీ టిడ్కో) పీఎంఏవై (అర్బన్) పేదలందరికి ఇళ్లు పథకం కింద నిర్మించిన వైయస్ఆర్ జగనన్న నగర్ జీ ప్లస్ 3 ప్లాట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయు కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన దృష్టికి వచ్చిన అర్జీ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించారు.తన భర్త రాజేష్ కాలేయ వ్యాధి సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నాడని, ఆర్థిక సాయం చేయాలని కంకిపాడుకు చెందిన ముప్పిరి స్వాతి ముఖ్యమంత్రికి అర్జీ సమర్పించగా, అతని వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెల్లించేలా ఆయన జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీచేయగా శుక్రవారం సాయంత్రం రూ.లక్ష చెక్కును జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు కలెక్టరేట్ ని వారి చాంబర్ లో అర్జీదారునికి అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా, గణపవరం మండలం, వాకపల్లి గ్రామమకు చెందిన ఘంటా భాగ్యలక్ష్మి, నాగమువీంద్ర కొడుకు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రిని కోరగా వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వారి చాంబర్ లో శుక్రవారం సాయంత్రం వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష చెక్కును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిలుస్తోంది ర్యాలీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జన భగీదారీ కార్యక్రమం పేరుతో నిర్వహిస్తున్న అంగన్వాడీ పిలుస్తోంది అంటూలోని సింహాద్రి కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పాలంటూ పిలుపునిచ్చారు. ఐదు సంవత్సరాలు నిండిన బాల బాలికలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నమాల, అంగన్వాడి టీచర్లు ఐ.ప్రేమలత, డి.పావని, వి.జయలక్ష్మి, బి.భవాని, లక్ష్మీ, గౌరీ బాయ్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

పవన్‌ను విమర్శిస్తే ఊరుకోం : జనసేన

కోడూరు : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ని విమర్శిస్తే చెప్పులతో దేహశుద్ధి చేస్తామని కోడూరు మండల జనసేన నేతలు హెచ్చరించారు. శుక్రవారం కోడూరు జనసేన పార్టీ కార్యాలయం వద్ద మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని చిత్రపటం వద్ద చెప్పులు చూపిస్తూ ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన తర్వాత జగన్ పెద్ద పాలేరు మచిలీపట్నం పిచ్చికుక్క తెరపైకి వస్తారని ముందే ఊహించామన్నారు. పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చెప్పులతో నానికి దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఓటు హక్కుతో ప్రజలే మీకు చెంపపెట్టు పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, తోట సోమశేఖర్,కోట రాంబాబు, బాసు ప్రసాద్, బడే సత్యనారాయణ బడే మనోజ్, సజ్జా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

చెప్పులు చూపిస్తున్న నాయకులు

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండల పరిధిలోని రాముడు పాలెం నారాయణ నగర్ అంగన్వాడీ సెంటర్-1లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. జన భగీదరి కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్లు అంగన్వాడీ కార్యకర్త షేక్ ముంతాజ్ బేగం తెలిపారు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రతి బిడ్డ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని అంగన్వాడి కేంద్రం నుండి ప్రాథమిక పాఠశాలలో చేర్చేందుకు ప్రీ స్కూలు ఉత్తీర్ణత సర్టిఫికెట్లు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ముంతాజ్ బేగం, ఆయా అంబటి లలిత, పిల్లల తల్లులు ఎం.కవిత, షేక్ మస్తాని, ఎస్.యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అవినీతిని ఎండగట్టండి : టిడిపి

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్రంలో వైసీపీ నాలుగేళ్ళ అవినీతి, అరాచక పాలనను ప్రజల్లో ఎండగట్టి రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు శుశిక్షుతులైన సైనికుల్లా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. గండిగుంటకు చెందిన తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి పటమటలో నివాసానికి శుక్రవారం అచ్చెన్నాయుడు వెళ్ళి నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్, మండల పార్టీ నాయకులను కలిసి మాట్లాడారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడుగా చౌదరి పార్టీ అభివద్ధికి చేస్తున్న సేవలను ఈసందర్భంగా అభినందించారు. మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, మాజీ అధ్యక్షుడు వేమూరు శ్రీనివాస రావు, వెంకట నారాయణ, కోడె హరీశ్, పోతిరెడ్డి, యుగబాబు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

శాకాంబరీదేవి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడిలో ఆషాడ మాసం పురస్కరించుకొని దేవస్థానం నందు ఈనెల 19వ తేదీ నుండి జూలై 17 తేదీ వరకూ జరుగు అమ్మవారికి "ఆషాడ సారె సమర్పణ" మరియు జూలై 1 నుండి 3వ తేదీ వరకు జరిగే శ్రీ శాకాంబరీ దేవి మ హోత్సవాలు సందరర్భంగా సంబంధిత కార్యక్రమాల కరపత్రికను శుక్రవారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి. గురు ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, సహాయ కార్యనిర్వాహనాధికారి పి. చంద్రశేఖర్, వైదిక సిబ్బంది యువిఎస్ మురళీధర్ శాస్త్రి, వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు షణ్ముఖ శాస్త్రి పాల్గొన్నారు.

స్మార్త విద్యను పూర్తిచేసిన ఐదుగురికి ఉపకారం అందజేత

పోరంకి నందు ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం విజయవాడ వారి వేద పాఠశాల నందు స్మార్త విద్యను అభ్యసించి, ఉత్తీర్ణత పొంది, చదువు పూర్తిచేసుకున్నటువంటి ఐదుగురు స్మార్త విద్యార్థులకు కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఉత్తర్వుల ప్రకారం శుక్రవారం ఒకొక్కరికి రూ.3 లక్షల చొప్పున విద్యార్థుల పేరున తీసిన ఎఫ్.డి.ఆర్.లను మరియు అమ్మవారి ప్రసాదాన్ని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు ఆలయ కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి. గురుప్రసాద్, వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు షణ్ముఖ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఇఓ బ్రమరాంబ, ఛైర్మన్ కర్నాటి రాంబాబు

రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో బాలికల సత్తా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కాంప్లెక్స్ లోని నలంద డిగ్రీ కాలేజీలో జరుగుతున్న అండర్ 19 బాలికలు ఫీడ్ రేటింగ్ చదరంగం పోటీలు ఉల్లాసంగా జరుగుతున్నాయి. రెండవరోజు శుక్రవారం , నాలుగో రౌండు ముసేసరికి గుంటూరు జిల్లా సీడెడ్ క్రీడాకారిణి ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్ చిన్నం వైష్ణవి 4/4, ఏలూరు జిల్లాకు చెందిన పి సుచిత్ర క్రిష్టిపై విజయం సాధించింది. ఎన్టీర్ జిల్లా క్రీడాకారిణి శర్వాణి చీదెళ్ళ పై నెల్లూరుకు చెందిన ఎరీనా ఫిడే మాస్టర్ జి హిమ తేజస్విని 4/4 గెలుపొందింది. ఈ విధంగా బాలికలు నువ్వా నేనా అనే విధంగా బాలికలు తమ సత్తా చాటుతున్నారని టోర్నమెంట్ డైరెక్టర్ కె రాజన్ డేవిడ్ తెలిపారు. రెండవ రోజు ముఖ్య అతిథిగా నలంద డిగ్రీ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వి కే ప్రసాద్ పాల్గొని చదరంగం బాలికలు ప్రతిరోజు తప్పనిసరిగా సాధన చేయటం ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తును పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ బాషా మందుల రాజీవ్ గార్లు పాల్గొన్నారు.

19న త్రివేణి కళాశాలలో డిగ్రీ ఆనర్స్ కోర్సుపై సదస్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 2023-24 విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెడుతున్న డిగ్రీ ఆనర్స్ సింగిల్ మేనేజ్‌మెంట్ సబ్జెక్టుపై ఈనెల 19వ తేదీన పటమటలోని త్రివేణి కళాశాలలో అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మూరు శ్రీధర్ తెలిపారు. పటమటలోని కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ ఆనర్స్ సింగ్ మేజర్ సబ్జెక్టు, మైనర్ సబ్జెక్టులపై ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థుల సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు త్రివేణి మహిళా కళాశాల నందు సమావేశం జరుగుతుందని, ఈసదస్సులో విద్యార్థులు పాల్గొని కోర్సుల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో కళాశాల డైరెక్టర్లు సీతారామిరెడ్డి, వి.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

కరెంటు చార్జీలను తగ్గించాలని కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై కరెంటు చార్జీలు పేరుతో పెనుబారాలు మోపుతుందని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి బి రాము ఆగ్రహం చేశారు. మండలాల్లోని కన్నె వేడు గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలపై రోజురోజుకు నిత్యవసరస్తులు ధరలు, గ్యాస్,పెట్రోల్, డీజిల్, కరెంటు చార్జీలు పెంచుకుంటూ పోతున్నారని ఆగ్రహం చేశారు. పేద, మధ్యతరగతిప్రజలు పెను భారాలు మోపటంతో కరెంట్ బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని ఆగ్రహం చేశారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందనిఆందోళన వ్యక్తం చేశారు. సర్ చార్జీలు పేరుతో కరెంటు చార్జీలు పెంచుకుంటూ పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల సుదర్శన్, కరిసే రత్నబాబు, మహిళలు పాల్గొన్నారు.

అవమానాలకు గురిచేస్తున్నారు

- మరోసారి కంటతడి పెట్టిన నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ వరలక్ష్మి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మున్సిపల్ చైర్మన్ మీడియా ముందు కంటతడి పెట్టి భావోద్వేగానికి గురయ్యారు. శుక్రవారం ఆమె నందిగామ మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నా ఆరోగ్యం క్షీణించడానికి కారణం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరామ్ అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి తనను అవమానానికి గురిచేసి కౌన్సిల్ మీటింగ్ తన అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు అటెండర్ కూడా నా మాట వినడని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. మున్సిపల్ కమిషనర్ జయరాం అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ జయరామ్ రాజకీయ నాయకుడు అవుతార మెత్తారని ఆరోపించారు. నందిగామలో 100 అపార్ట్మెంట్ లు నిర్మించారని, దేనికి అనుమతులు లేవని 100కు పై పైగా జి ఫ్లస్ టు అనుమతులు తీసుకొని జి ఫ్లస్ ఫైవ్ సిక్స్ అనుమతులు లేకుండా అక్రమంగా అపార్ట్మెంట్లు నిర్మించారన్నారు. అపార్ట్మెంట్లు నిర్మించే బిల్డర్ల వద్ద కమిషనర్ డబ్బులు తీసుకున్నారని బిల్డర్ల వద్ద డబ్బులు వసూళ్లకు పాల్పడి అక్రమ నిర్మాణాలు నిర్మించుకోవడానికి సహకరిస్తున్నాడని, కమిషనర్ అవినీతిని ప్రోత్సహిస్తున్నాడని ఆమె ఆరోపించారు. నందిగామ మున్సిపల్ ఎఇ శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారి ఝాన్సీ, కమిషనర్ చేసే అవినీతి అక్రమాలకు సహకరిస్తున్నారని, కమిషనర్ ఎఇ టౌన్ ప్లానింగ్ అధికారి అవినీతి అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

కౌన్సిలర్స్ అభ్యర్థన మేరకే సమావేశం ఏర్పాటు

- మున్సిపల్ కమిషనర్ జయరాం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపాలిటీ ఛైర్మన్ మండవ వరలక్ష్మి ఆరోపణలపై కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం వివరణ ఇచ్చారు. తనకు ఛైర్మన్ తో ఎటువంటి విభేదాలు లేవన్నారు. ఛైర్మన్ నే తమపై సుముఖంగా లేరని, నాకు తనపై ఎటువంటి విభేదాలు లేవని, ఉద్యోగిగా నా ధర్మం నేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏపని చేయరని, తాను ఛైర్మన్ కు సరైన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కౌన్సిలర్ అభ్యర్థన మేరకే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశామని, ఛైర్మన్ మీటింగ్ పై నిర్ణయం తీసుకోకపోవడంతోనే 1965 మున్సిపల్ చట్టం ప్రకారమే సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మ్యానిఫెస్టోలను చూపుతున్న పశ్చిమ టిడిపి టీమ్ నాయకులు బేగ్ తదితరులు

టిడిపి మ్యానిఫెస్టోపై హర్షం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు ఎం.ఎస్. బేగ్ ఆధ్వ ర్యంలో విస్తత స్థాయి సమావేశం పశ్చిమ నియోజక వర్గం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నల్లపాటి రాము మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలపై భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో పలు పథకాలపై మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు మరియు తెలుగు దేశం పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండు పక్కన గల స్మైల్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేటు హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో డాక్టర్స్ చెకప్ లను, రక్త పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ, ఎక్స్ రే మరియు మందులను ఉచితంగా ఐదు వందల మందికి అందించారు. స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత మెగా క్యాంప్ లో గుండె, నరాలు, ఎముకలు, ఊపిరితిత్తులు, కిడ్నీ, పిల్లలు, జనరల్ మెడిసిన్, సర్జన్, మహిళా విభాగా లకు సంబంధించిన డాక్టర్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్మెంట్ దాచేపల్లి శ్రీనివాసరావు, సిఇఒ డాక్టర్ విక్రమ్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ లు డాక్టర్ తమ్మారెడ్డి సందీప్, డాక్టర్ గోను అవినాష్ పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా చలివేంద్రాలు

ప్రజాశక్తి-తిరువూరు : నగర పంచాయతీ నిధులతో తిరువూ రు పట్టణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు అలంకార ప్రాయంగా దర్శన మిసు _న్నాయి. బోసుబొమ్మ, మధిర రోడ్డు, బస్టాండ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో చుక్క నీరు లేక దాహం తో వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళుతున్నారు. ఈమాత్రందానికి రంగురంగు బ్యానర్లు పెట్టుకుని, నీళ్లలేని వాటర్ క్యాన్లు పెట్టి దాహం తీర్చుతున్నామని గొప్పలు చెప్పుకోవాలని ప్రజలు పెదవి విరుస్తున్నారు. పాలకవర్గ సభ్యులలో సఖ్యత లేకపోవడంతో పాలనపై పర్య వేక్షణ కొరవడిందని టిడిపి కౌన్సిలర్ అబ్దుల్ హుస్సేన్ ఆరోపించారు. అసలే ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడుతున్నారని, అయిన పెళ్లిళ్ల సీజన్ కావడంతో తిరువూరు పట్టణానికి వివిధ అవసారాల కోసం నిత్యం వందలాదిమంది వస్తు న్నారని, అటువంటి వారికి నగర పంచాయతీ పాలకవర్గం చుక్క మంచి నీరు కూడా ఇవ్వలేని దుస్థిలో ఉందని హుస్సేన్ అన్నారు.

విద్యార్థులకు అవార్డులు అందజేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023 మార్చి, ఏప్రిల్ పబ్లిక్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన ప్రతిభావంతమైన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల పేరిట ప్రభుత్వం అందజేసిన ప్రోత్సాహకాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విద్యార్థులకు పంపిణీ చేసి, వారిని అభినందించారు. నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి లో ఉత్తమ మార్కులు సాధించిన 5 గురు విద్యార్థులకు కళాశాలల్లో ఉత్తమ మార్కులు సాధించిన 4 గురు విద్యార్థులకు రూ.1 లక్ష 10 వేల రూపాయల ప్రోత్సాహకాలను అందజేసినట్లు తెలిపారు. పదో తరగతి టాపర్లకు మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు నగదు అందజేసామని, ఇంటర్మీడియట్‌లో టాపర్లకు రూ.15 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. జడ్పిటిసిలు గాదెల వెంకటేశ్వరరావు(బాబు), అమర్లపూడి కీర్తి సౌజన్య, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎమ్మార్వో నరసింహారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వం వ్యవసాయ భూములలో మట్టి నమోనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహి స్తుందని వ్యవ సాయ మండల అధికారిణి పి.పద్మ తెలిపా రు. పాత తిరువూరు రెవెన్యూలో ఆమె రైతు భరోసా కేంద్రం సిబ్బం దితో కలిసి పలువురి రైతుల భూములలో మట్టి నమూనా సేకరించారు. ఈసందర్భం గా తిరువూరు మండలానికి 1258 మట్టి నమూ నాలను సేకరించాలని టార్గెట్ పెట్టుకున్నా మన్నారు. సేకరించిన నమూనాలను గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రానికి పంపించడం జరుగు తుందని తెలిపారు. ఉచితంగా పరీక్ష చేసి భూసార ఫలితాలు ఇవ్వబడతా యని, ఆసక్తి ఉన్న రైతులు సంబం ధిత రైతు భరోసా కేంద్రాలను సంప్రదించా లని ఆమె విజ్ఞప్తి చేశారు.

మట్టినమూనాలు సేకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.